

'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి


సంపుటి : 03 సంచిక : 288 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 01-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్



ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ సేవలు పనిచేయవు

ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న టెలికాం శాఖ

వెబ్ బ్రౌజర్‌లో ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్

నిబంధనల అమలుకు కంపెనీలకు 90 రోజుల గడువు

## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో సిట్ విచారణ వేగవంతం



: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి సంబంధించి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను వేగవంతం చేసింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్న సిట్ తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ కోర్టులో మెమో దాఖలు చేసింది. దీంతో ఈ కేసులో నిందితుల సంఖ్య మిగతా..2లో

## విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం



కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం

ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు

వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్.. అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని



అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ

వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు

నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

# - ప్రత్యేక జోన్ల ఏర్పాటు : సీఎం చంద్రబాబు

## రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్

రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని సూ

రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని సీఎం

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తాం

రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించనుంది



: రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు న్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామ న్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని రైతులంతా మిగతా..2లో

## ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి : హెూంమంత్రి అనిత



తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు.

ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని, ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు.

: దిత్వా తుఫాను కారణంగా రాష్ట్రంలో ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హెూంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. తుఫాను ప్రభావిత మిగతా..2లో

# ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్: డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిష్యత్తు ప్లణాళికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ డిప్యూటీ సీఎం

ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ల లో 20శాతం మైనస్‌లో ఉంటాం

ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోంది

ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నాం

థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదు



హైదరాబాద్: ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానమని, అందుకే రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిష్యత్తు ప్లణాళికలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో మిగతా..2లో

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం



- హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం
- కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం

నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు : పోలీసులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక



ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న సజ్జనార్

డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ఆదేశం

మహిళలు, బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి దిశానిర్దేశం

విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని, సస్పెన్షన్ వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సిబ్బందిని గట్టిగా హెచ్చరించారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ : చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా రెండో విడత సేకరణ ఎందుకని ప్రశ్న

ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు

రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు..

ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు



- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతు న్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్య లపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పం దించారు.

# హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం..

## ఏకంగా రూ. 14 కోట్లు పోగొట్టుకున్న వైద్యుడు!

హైదరాబాద్ వైద్యుడికి సైబర్ కేటుగాళ్ల వల

నకిలీ షేర్ ట్రేడింగ్ పేరుతో రూ. 14.61 కోట్ల మోసం

ఫేస్‌బుక్ పరిచయంతో మొదలైన ఫ్రాడ్

రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ మోసంగా గుర్తింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో




ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో చాటిచెప్పే సంచలన ఉదంతం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. నకిలీ షేర్ ట్రేడింగ్‌ను నమ్మి ఓ వైద్యుడు ఏకంగా రూ. 14.61 కోట్లు పోగొట్టుకున్నారు. మిగతా..2లో

# వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన “టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025”లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ నిర్ణయం ఎందుకంటే..?

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు ‘మీడియానామా’ తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# టీటీడీ కల్తీ నెయ్యి కేసులో సిట్ విచారణ వేగవంతం

మొదటి పేజి తరువాయి

గణనీయంగా పెరిగింది. కొత్తగా చేర్చిన 11 మంది నిందితులలో ఏడుగురు తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు కావడం గమనార్హం. మిగిలిన వారు నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీ నిపుణులుగా సిట్ గుర్తించింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీ కొనుగోలు విభాగంలో పనిచేసిన ఉన్నతాధికారులతో పాటు ఇతర సిబ్బందిపై సిట్ ప్రధానంగా దృష్టి సారించింది. గతంలో జనరల్ మేనేజర్‌లుగా (కొనుగోళ్లు) పనిచేసిన జగదీశ్వర్ రెడ్డి, మురళీకృష్ణలపై సిట్ కేసు నమోదు చేసింది. ఆర్ఎస్ఎస్వీఆర్ సుబ్రమణ్యం (ఇతను గతంలోనే అరెస్టయ్యారు) తో కలిసి వీరు కూడా ఈ అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్ రెడ్డిపైనా తాజాగా సిట్ కేసు నమోదు చేసింది. జీఎంలతో పాటు ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న మరికొందరు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై కూడా కేసు నమోదైంది. డెయిరీల ప్లాంట్లను తనిఖీ చేసి, కల్తీ నెయ్యి సరఫరా చేసిన డెయిరీలకు అనుకూలంగా నివేదికలు ఇచ్చిన ఐదుగురు బయటి డెయిరీ నిపుణులను కూడా నిందితులుగా చేర్చినట్లు సిట్ కోర్టుకు సమర్పించిన మెమోలో పేర్కొంది.

కల్తీ నెయ్యి కుంభకోణం నేపథ్యం

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి అవసరమైన నెయ్యి కొనుగోలులో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 2019-24 మధ్య దాదాపు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి టీటీడీకి సరఫరా అయిందని సిట్ విచారణలో తేలింది. ఈ కల్తీ నెయ్యిని లడ్డూ తయారీలో ఉపయోగించడం వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని సిట్ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. ?టీటీడీ అధికారులు, సిబ్బంది సరఫరాదారులైన భోలేబాబా, వైష్ణవి, మాల్‌గంగా డెయిరీల ప్రతినిధులతో కుమ్మక్కయ్యారని సిట్ గుర్తించింది. లంచాలు తీసుకుని, తప్పుడు పత్రాలను ధృవీకరించి, కల్తీ నెయ్యి సరఫరాకు అనుమతిచ్చారని సిట్ దర్యాప్తులో తేటతెల్లం అయ్యింది. నెయ్యిలో కల్తీ జరిగిందని ల్యాబ్ నివేదికలు వచ్చినా, కొనుగోళ్ల విభాగం అధికారులు వాటిని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని కూడా సిట్ వెల్లడించింది. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో, ఈ కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక విషయాలు బయటికి వచ్చే అవకాశం ఉంది.

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. ప్రమాదాన్ని గమనించిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అదే సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న 45 మంది రోగులను హుటాహుటిన వేరొక బ్లాక్‌కు సురక్షితంగా తరలించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ముప్పు తప్పిందని రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, కేజీహెచ్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి : హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు. సమీక్షంలో మంత్రి అనిత మాట్లాడుతూ తుఫాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. తద్వారా ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని, ప్రజలను అలర్ట్ చేయాలని అధి కారులకు సూచించారు. సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపించాలని ఆదేశించారు.

భారీ వర్ష సూచన.. టోల్ ఫ్రీ నెంబర్లు

ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్ష సూచన ఉందని అధికారులు వివరించారు. దీంతో ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కంట్రోల్ రూంలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలన్నారు. ప్రజలు ఏదైనా ఇబ్బందుల్లో ఉంటే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూంను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అందుకోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 కు డయల్ చేయాలని సూచించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించాలి?

తుఫాను సమయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలను తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా ప్రజలు సహాయక శిబిరాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తుఫాను కారణంగా విరిగిన చెట్ల కొమ్మలను, నేలకొరిగిన చెట్లను తొలగించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల విషయంలోనూ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. వర్షాలు భారీగా కురుస్తున్నప్పుడు ప్రజలు ఇంటికే పరిమితమయ్యే ప్రయత్నం చేయాలని కోరారు. రైతులు కూడా తగు జాగ్రత్తలు పాటించాలని విన్నవించారు. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, హోర్డింగ్ లకు దూరంగా ఉండాలని హోం మంత్రి తెలిపారు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు..

# ప్రారంభించిన మంత్రి పొన్నం

మొదటి పేజి తరువాయి

ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సంఘాలకే అప్పగించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

# అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని

మొదటి పేజి తరువాయి



రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు.

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం - ప్రత్యేక జోన్ల ఏర్పాటు : సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఇక ఒకే గొడుగు కిందకు రావాలని సూచించారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు పలు విషయాలను వెల్లడించారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు.

అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి : సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందన్నా సీఎం తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందన్నారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారని వెల్లడించారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. మున్సిపాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అన్నారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.మరోవైపు అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీకరణ చేసింది. తొలి దశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరోసారి ప్రభుత్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించనుంది. రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్?, రైల్వేలైన్? నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర-దక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. ఉపాధి పెరిగే అవకాశాలు : అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతుంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

## ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజి తరువాయి

శనివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నదని, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ళ లో 20శాతం మైనస్‌లో ఉంటామన్నారు. అందుకే విద్యుత్ సమస్యలను తగ్గించడానికి గ్రీన్ ఎనర్జి ఉత్పత్తి చేయాలని భట్టి పేర్కొన్నారు. ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోందన్నారు. ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నామన్నారు. ఎనర్జీ స్టోరేజ్‌లో మైనస్ 4వేల మెగావాట్స్ లో ఉన్నామని, ఎనర్జీ స్టోరేజ్‌పై గతంలో ఎక్కడా ప్లానింగ్ లేదన్నారు. థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదన్నారు. ఎనర్జీ స్టోరేజ్ విషయంలో ప్లాన్ చెయ్యకపోతే మనం మైనస్ 8500 మెగావాట్స్ లో ఉంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు : పోలీసులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే సమాజంలో అసాంఘిక శక్తులు అదుపులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కమిషనరేట్‌లో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు కీలక ఆదే శాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యా దులపై తక్షణమే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పక్కన పెట్టడం లేదా నేర తీవ్రతను తగ్గించి చూపడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. నగరంలో జరిగే కీ లక మైన కేసుల దర్యాప్తును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఒక ‘సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్’ ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన ప్రకటించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని సూ చిం చారు. సైబర్ క్రైమ్, మహిళల భద్రత, వీధి నేరాలు, ఆహార కల్తీ వంటి కేసులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సిబ్బ ం దికి సూచించారు. ఈ సమావేశంలో పలువురు అడిషనల్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొ న్నారు.

# హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం..

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒకే సైబర్ మోసంలో ఓ వ్యక్తి ఇంత భారీ మొత్తంలో నష్టపోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఘటనపై తెలం గాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించింది.ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌కు చెందిన ఓ వైద్యుడికి గత ఆగస్టు 27న ఫేస్‌బుక్ మెసెంజర్‌లో ‘మోనికా మాధవన్’ అనే పేరుతో ఓ మహిళ పరిచయమైంది. తన వ్యక్తిగత సమస్యలు, విడాకుల కేసు గురించి చెప్పి సానుభూతి పొందింది. లో బ్యాలెన్స్ రూ. 34 కోట్లుగా చూపించడంతో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పన్నుల కింద రూ. 7.5 కోట్లు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు. అనుమానం వచ్చిన వైద్యుడు వారిని నిలదీయగా, మోనికా స్పందించడం మానేసింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు గురువారం టీజీసీఎస్‌బీని ఆశ్రయించారు. విద్యావంతులు సైతం ఇలాంటి పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ ‘తెలంగాణ’ వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు.

# రెండో విడత అమరావతి భూసేకరణ : చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

మొదటి పేజి తరువాయి

“మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?” అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.

## హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి

మొదటి పేజి తరువాయి

అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో ‘చాయ్ పే’ చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు.

## ‘ఐబొమ్మ’ వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

సీపీఐ అగ్రనేత కె.నారాయణ ‘ఐబొమ్మ’ వెబ్‌సైట్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మ రవిని శిక్షించడం కంటే అసలైన సినిమా మాఫియాను ఉరితీయాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తాను కూడా ఐబొమ్మలో ఉచితంగా సినిమాలు చూశానని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.టికెట్ ధరలను రూ.600-700కు పెంచితే సామాన్యులు సినిమాలు ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. “కోట్లు ఖర్చుపెట్టి, టికెట్ ధరల కోసం అడుక్కుంటారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందా? కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐబొమ్మ రవి దెబ్బకొట్టారు” అని నారాయణ వ్యాఖ్యానించారు. ఒకరిని జైల్లో వేయడం వల్ల ప్రయోజనం లేదని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.వ్యవస్థలోని లోపాలను సరిచేయనంత కాలం ఇలాంటి వ్యక్తులు పుట్టుకొస్తూనే ఉంటారని నారాయణ హెచ్చరించారు. “ఒక ఐబొమ్మ రవిని జైలులో వేస్తే మరో వంద మంది వస్తారు. అదే విధంగా, మావోయిస్టు నేత హిడ్మాను చంపడం ద్వారా వెయ్యి మంది హిడ్మాలు పుడతారు” అని అన్నారు. వ్యవస్థాగత వైఫల్యాల వల్లే రవి లాంటి వారు తప్పుడు మార్గంలోకి వెళుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యక్తులను శిక్షించడం సమస్యకు పరిష్కారం కాదని, అసలు సమస్య వ్యవస్థలోనే ఉందని నారాయణ స్పష్టం చేశారు. ఈ వ్యవస్థే ఐబొమ్మ రవి లాంటి వ్యక్తులను సృష్టిస్తోందని, లోపాలను సరిదిద్దకపోతే భవిష్యత్తులోనూ ఇలాంటి వారు వస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు.అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

అఖండ భూమి

సోమవారం 01-12-2025

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన బీర్ల....



**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం నాడు హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు ఆయన సందర్భంగా ఆయనను కలిసి, శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాలను అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సర్పంచ్లను అత్యధిక స్థానాలలో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి సర్పంచ్ అభ్యర్థిగా : కాసాల జనార్దన్ రెడ్డి...!!!



**చండూరు మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాసాల జనార్దన్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు...నామినేషన్ల పర్వం ఊపందుకుంది...శుభదినం, చివరి తేదీ కావడంతో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సాయంత్రం 5 గంటల వరకు బారులు తీరారు. ప్రధాన పార్టీల సర్పంచ్ అభ్యర్థులు కూడా రెండో సెట్ నామినేషన్లు దాఖలు చేయడంతో గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది...

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి 3న మహాధర్నా...!!!

జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)ప్రింట్ మీడియా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్



**చండూరు మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం ప్రింట్ మీడియా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత నిరాధరణకు గురైన వర్గం జర్నలిస్టులదే అనడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కరకాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదన్నారు. నూతన పాలసీని రూపొందించి అక్రిడేషన్లు జారీ చేయడం,ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు...

# ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్లు అందాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి...!!!



**నల్గొండ జిల్లా నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు...శనివారం కలెక్టరేట్లో విద్యా, సంక్షేమ శాఖ అధికారులతో స్కాలర్షిప్ల మంజూరుపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ విషయంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని ఆదేశించారు..

# గట్టుప్పల్ : సర్పంచ్ నామినేషన్ల జోరు...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు గట్టుపల్ మండలం సర్పంచులు వార్డ్ మెంబర్లు. పోటీకి బరిలో దిగిన వ్యక్తులు గట్టుప్పల్ నుండి సర్పంచ్ వ్యక్తులు 12 వెల్మకన్నె గ్రామం నుండి సర్పంచికి బరిలోకి దిగిన 4 గట్టుప్పల్ వెలమకన్య నుండి వార్డ్ మెంబర్లకు బరిలోకి దిగిన 60 మందితోని రసవత్తంగా జరుగుతుంది స్థానిక ఎలక్షన్లలో ఎవరు గెలుపు ఎవరు ఓటమి తెలియని. ప్రజాస్వామ్యంలో తమ హక్కును వినియోగిస్తున్న ఓటర్ దారులు అదేవిధంగా వీరికి భద్రత కల్పిస్తూ చండూరు సిఐ ఆదిరెడ్డి సార్ గారు వారి పర్యవేక్షణలో గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డ ఎలాంట గొడవలు కాకుండా వారి డిపార్ట్మెంటుడి గట్టుపల్ గ్రామపంచాయతీ నామినేషన్లు వేసే పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు...

# నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన ఆర్డిఓ...!!!



**చండూరు మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలంలోని ధోనిపాముల బంగారుగడ్డ, కస్తాల, గుండ్రేపల్లి నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన చండూరు ఆర్డీవో వి. శ్రీదేవి, కేంద్రాలలో నిర్వహణ నామినేషన్ ప్రక్రియ అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు చండూరు ఎంపీడీవో బి. యాదగిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# లారీ డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం...!!!



**చండూరు మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** చండూరులో కస్తాల %ఇ% రోడ్డు వద్ద లారీ డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం ఇక్కడ ప్రతినిత్యం ఐదు నుంచి పది యాక్సిడెంట్లు గానీ రోడ్డుపై జారిపడంగానీ జరుగుతుంది. రాత్రిపూట సర్కిల్లో కరెంటు లైట్లు వెలుతురు లేక రాత్రిపూట కూడా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. దయచేసి ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయించగలరు. రోడ్ల పని జరుగుతున్న క్రమంలో రోడ్డుపై చేరిన ఇసుక మట్టి వల్ల ఏదైనా బండి ఎదురుగా వచ్చినప్పుడు సడన్ బ్రేక్ వేసినప్పుడు స్కిడ్ అవుతున్నవి. కావున ప్రతినిత్యం రోడ్లు శుభ్రం చేయించగలరని మరియు పదిమంది ప్రాణాలను కాపాడగలరని చండూరు మున్సిపల్ కమిషనర్ గారికి మరియు రాజకీయ ప్రముఖులకు మా యొక్క విన్నపం...

# రోడ్డు కు మరమ్మతులు చేయించిన చండూరు పోలీసులు...!!!



**చండూరు మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్, సుబ్రమణ్య దేవాలయం పక్క నుండి సిర్దేపల్లి రోడ్డు వరకు ఉన్న మట్టిరోడు గుంతల మయంగా మారి అధ్వానకారంగా తయారైంది. ఈ రోడ్డు చండూర్ బైపాస్ కు వెళ్లే రహదారి ప్రతిరోజు స్కూల్ బస్సులు అనేక వాహనాలు వెళుతూ ఉంటాయి. సమస్యను గుర్తించిన చండూరు సి.ఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న లు శుక్రవారం ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడి మట్టి, కంకర తుంపర తెప్పించి గుంతల్లో పోయించి రోడ్డును చదును చేయించారు. విషయం తెలుసుకున్న స్థానికులు, వాహనదారులు చండూరు పోలీసులకు అభినందనలు తెలియజేశారు...

# చండూరు మండలం లో ముగిసిన నామినేషన్ల పర్వం...!!!

**నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో సర్పంచ్ వార్డు మెంబర్లు లు మొదటి విడత నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగియడంతో మండలంలోని 19 గ్రామాలలో సర్పంచులకు 174 మంది, వార్డు మెంబర్లకు 540 మంది నామినేషన్లు దాఖలు కావడం జరిగింది.

1. బంగారిగడ్డ. సర్పంచ్ - 16 వార్డు మెంబర్లు 26
2. బోడంగిపర్తి.సర్పంచ్-22 వార్డు మెంబర్లు 41
3. చామలపల్లి. సర్పంచ్ -07 వార్డు మెంబర్లు 27
4. చొప్పరివారి గూడెం.సర్పంచ్ - 07 వార్డు మెంబర్లు 10
5. ధోనిపాముల. సర్పంచ్ -11 వార్డు మెంబర్లు 35
6. గొల్లగూడెం.సర్పంచ్ -05 వార్డు మెంబర్లు 18
7. గుండ్రపల్లి. సర్పంచ్-06 వార్డు మెంబర్లు 36



8. ఇడికూడా. సర్పంచ్-08 వార్డు మెంబర్లు 31
09. జోగిగూడెం. సర్పంచ్-09 వార్డు మెంబర్లు 28
10. కస్తాల. సర్పంచ్-07 వార్డు మెంబర్లు 36
11. కొండాపురం. సర్పంచ్ - 09 వార్డు మెంబర్లు 35
12.నెర్మట.సర్పంచ్-09 వార్డు మెంబర్లు 32
13. పడమటితాళ్ల. సర్పంచ్ -05 వార్డు మెంబర్లు 19
14. పుల్లెంల. సర్పంచ్-12- వార్డు మెంబర్లు 35
15. సిరిదేపల్లి.సర్పంచ్ - 06 వార్డు మెంబర్లు 24
16. తాస్కానిగూడెం.సర్పంచ్ - 09 వార్డు మెంబర్లు 32
17. తిమ్మారెడ్డి గూడెం. సర్పంచ్ - 10 వార్డు మెంబర్లు 20
18. తుమ్మలపల్లి. సర్పంచ్- 08 వార్డు మెంబర్లు 24
19. ఉడతలపల్లి. సర్పంచ్ వార్డు మెంబర్లు 31

మండలంలో అత్యధికంగా బోడంగిపర్తి గ్రామంలో 22 మంది అభ్యర్థులు సర్పంచ్కి, 41 మంది అభ్యర్థులు వార్డ్ మెంబర్లకు నామినేషన్ దాఖలు చేశారు...

# 5 గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపక్షాలకు అభ్యర్థులు కరువు, ప్రతిపక్షాల పార్టీల నుండి పోటీ చేయాలంటే జంకుతున్న అభ్యర్థులు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ 5 గ్రామ పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి గ్రామ పంచాయతీ లో ఏకైక నామినేషన్ వచ్చినందున వారి గెలుపు ఖాయం కావటంతో వారిని సన్మానించటం జరిగింది.

ఏకగ్రీవం కానునా గ్రామ పంచాయతీ లు

1. మాచారెడ్డి మండలం వెనుక తండా కేలోతుపద్మ స్వామి
2. ఎల్లంపేట గ్రామం మారు పాక అంజమ్మ లక్ష్మీ రాజ్యం
3. అంకిరెడ్డిపల్లి తాండ బానోతు శ్రీరామ్ తండ్రి, కిష్టయ్య
4. బోడగుట్ట తండా,మాలోత్ సంతోష్ తండ్రి, గంగ్య
5. బీబీపేట్ మండలం శివారు రాంరెడ్డి పల్లి ధరణి లక్ష్మి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను (రూ. పది లక్షలు) అందించే అవకాశం ఉంది. మరియు ఎంపీ నిధుల నుండి మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్ డి ఎఫ్, నా నీధుల నుండి అదనంగా పది లక్షల రూపాయలు అందిస్తాము. కామారెడ్డి నియోజకవర్గం 80శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికవుతారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థుల గెలుపుకు పునాది. రాష్ట్రంలో మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తుంది. కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి రూ.3కోట్ల 25 లక్షలు నియోజకవర్గానికి సంబంధించి చెక్కులను అందజేశాము. ఈరోజు రోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందిస్తున్నాం.మహిళలకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం మరియు 500 కే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నాం



అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. మహిళలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తున్నాం. అన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి...!!!

సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యం

డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేతకు సూచించిన పీసీసీ చీఫ్

**హైదరాబాద్ నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటే విధంగా పని చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహే ష్కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన పున్న కైలాష్ నేత శుక్రవారం హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ను కలిసి గజమాలతో సన్మా నించారు. ఈ సందర్భంగా మహేష్ ట్కుమార్ గౌడ్ నల్లగొండ జిల్లాలో పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించినట్లు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని, బలహీన వర్గాలకు రాహుల్గాంధీ పెద్ద పీట వేయాలని నిర్ణయం తీసుకున్నారని, డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో బీసీలకు పెద్దపీట వేశా యరి చెప్పారన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పదవులు వస్తాయని అది నా నియామకం ద్వారా సమాజానికి సందేశం అందాలని సూచించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని వర్గాల వారిని కలుపుకుని పని చేయాలని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని తెలిపినట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియడంతోపాటు సంక్షేమ ఫలాలు వారికి అందే విధంగా పార్టీ కృషి చేయాలని పేర్కొన్నారు. తాను డీసీసీ అధ్యక్షుడిగా నియామకం అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్కుమార్రెడ్డి, ఎమ్మెల్యేలు కోమ టిరెడ్డి రాజగోపాల్రెడ్డి, వేముల వీరేశం, జైవీర్రెడ్డి, బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకన్ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చరణ్ కౌసిక్, మానవతారాయ్, శ్రీహరినాయక్, లింగయ్యయా దవ్, రాంబాబునాయుడు, సైదులు యాదవ్, వర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# జగ్గంపేట ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీస్ వద్ద ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు

**కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట గ్రామంలో ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం వద్దజగ్గంపేట డివిజన్ 327 యూనియన్ వారి ఆధ్వర్యంలో ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గంపేట డివిజన్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆత్మార్పణ చేసుకున్న మహనీయుడు మరియు విద్యుత్ కార్మికుడు కష్టాన్ని తెలిసిన వ్యక్తి అటువంటి వ్యక్తి వర్ధంతి జరుపుకోవడం మాకు చాలా గర్వకారణమని తెలిపారు.మరియు 327 యూనియన్ గౌరవ అధ్యక్షులు డి. రామకృష్ణ మరియు మాజీ డివిజన్ అధ్యక్షులుడి.సూరిబాబు మరియు డివిజన్ కార్యదర్శి జి .రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ అటువంటి మహనీయుడు వర్ధంతి జరుపుకోవడం మాకు చాలా గర్వకారణం అని వారి వర్ధంతిని పురస్కరించుకుని పేదవారికి దుప్పట్లు ఆహారం



అందించడం జరుగుతుందని ప్రతి ఏటా ఈ కార్యక్రమం నవంబర్ 30న జరుపుతున్నామని అటువంటి మహనీయుడు విద్యుత్ కార్మికుల కోసం కోసం తన ఆత్మార్పణ చేసుకున్నాడని వారు పని చేసే వేళల్లో కార్మికుల కోసం నిరంతరం శ్రమించే వారిని కార్మికుడు శ్రేయస్సు కోసం ఆయన అంతటి ఆత్మ త్యాగాన్ని చేశాడని తెలిపారు.ఈ



కార్యక్రమంలో జగ్గంపేట డివిజన్ అధికారులు కార్మికులు ప్రజలు, మరియు 1104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. రాంబాబు, ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులుజి.రాజాబాబు, జగ్గంపేట డివిజన్ అధ్యక్షులు కే. రామకృష్ణ ,ఎమ్మెన్ నాయుడు కే. సురేష్, బి.వెంకటరమణ లైన్మెన్ లు, అసిస్టెంట్ లైన్మెన్ లు మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# కొయ్యూరులో ముమ్మరంగా వాహన తనిఖీలు

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ “శ్రీనివాసరావు”



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తప్పనిసరిగా అన్ని పత్రాలు తో ప్రయాణాలు కొనసాగించాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన కొయ్యూరులో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి విడిచిపెట్టారు. అనుమానిత వ్యక్తులు పై ప్రత్యేకంగా దృష్టి సారించి వారి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట ఎప్పుడూ లైసెన్స్, సి బుక్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు ఎప్పుడు ఉంచుకోవాలని ఆయన సూచించారు. అలాగే మితిమీరిన వేగంతో ప్రయాణాలు చేయకుండా వాహనాలను నడపాలని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసినట్లయితే అటువంటి వ్యక్తులపై చర్చ రీత్యా చర్యలు తీసుకోవడం తప్పదని యువతకు హెచ్చరించారు. అలాగే ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం తప్పదని తెలిపారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ద్విత్వ తుఫాన్ గండం రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ద్విత్వ తుఫాన్ గండం రైతాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదివారం జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ కోరారు ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తుఫాను ఏపీ వైపు దూసుకు వస్తున్న నేపథ్యంలో నాతవరం మండలంలో గల వరి పంట వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంటకు ఏ విధమైన నష్టం రాకుండా చూడాలని అన్నారు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ చెన్నై ను దాటుకొని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకు వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఈ తరుణంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల బారిన పడి నష్టపోకూడదని తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున ఎప్పటికే పోసిన వరి పంటను పొలాల్లో నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించి బరకాలను కప్పి ఉంచాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాథవరం మండలం జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెలగల పాలెం లో 13.5 లక్షలతో పాఠశాల భవనానికి భూమి పూజ

సర్పంచ్ “ఇరవాడ రత్నకుమారి”





**కొయ్యూరు రు అల్లూరి జిల్లా నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వెలగల పాలెం గ్రామంలో సర్వ శిక్షణ అభియా న్ నిధులతో నూతనపాఠశాల భవనానికి భూమి పూజ చేయడం జరిగిందని సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి తెలిపాడు. నూతన పాఠశాలకు 13 లక్షల 50 వేల రూపాయలు నిధులు మంజూరు కావడంతో ఆదివారం భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రత్నకుమారి మాట్లాడుతూ పాఠశాలలో 28 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని కానీ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయులు ఉండడంతో అత్యవసర సమయాల్లో ఉపాధ్యాయుడు సెలవు పెట్టిన, మీటింగులకు ఇతర ప్రాంతాలకు వెళ్లిన పాఠశాలలోవిద్యాబుద్ధులు నేర్పేందుకు ఎవరు ఉండడం లేదని దీంతో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని అన్నారు కావున అధికారులు తమ పాఠశాలలో రెండో ఉపాధ్యాయుని నియమించాలని అధికారులను కోరారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తు దృశ్య రెండో ఉపాధ్యాయుని నియమించి పిల్లల అభ్యున్నతికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కూడా కొండమ్మ, సుర్ల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొట్టుకూరు పరిధిలో గంజాయి పట్టివేత..

ముగ్గురు అరెస్ట్ %-% 2.కిలో ల 250 గ్రాముల గంజాయి స్వాధీనం.. సీఐ సుబ్రహ్మణ్యం



**నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గంజాయి రవాణాపై దాడులు చేపట్టి 2 కిలోలు 250 గ్రాములగంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బొల్లవరం గ్రామం సమీపంలోని ఒక ప్రైవేట్ వెంచర్లో గంజాయి ప్యాకెట్లను పట్టుకొని ఉండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ ఘటనలో సంబంధిత ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశా%-%బరంపూర్ ప్రాంతం నుంచి వచ్చిన గంజాయి ఈ ప్రాంతానికి సరఫరా అవుతున్నట్లు విచారణలో బయటపడిందనీ రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆదివారం తెలిపారు.ఈఆపరేషన్ లో ఎస్ఐ తిరుపాలు, పోలీస్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇటువంటి అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరికలు జారీ చేశారు.

# యర్రగొండపాలెం నియోజకవర్గంలో శ్రీశైలం మండలాన్ని కలపాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్




**యర్రగొండపాలెం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలో శ్రీశైలం మండలాన్ని కలపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా చేయడంలో ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం మండలాన్ని గతంలో కర్నూలు జిల్లాలో కలిపారు. జిల్లాల విభజన సమయంలో నంద్యాల జిల్లాలో కలిపారు. కర్నూల్ నుండి, నంద్యాల నుండి శ్రీశైలం వెళ్ళాలన్న యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మీదుగానే శ్రీశైలం వెళ్లాల్సి ఉంటుందన్నారు. శ్రీశైలం మండలాన్ని 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గంలో కలపకుండా 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాల జిల్లాలో కలపటం సరైనది కాదని అన్నారు. శ్రీశైలం మండలాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గంలో కలపడం ద్వారా కొత్తగా ఏర్పాటు అవుతున్న మార్కాపురం జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక మార్కాపురం జిల్లాలో ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గంలో శ్రీశైలం మండలాన్ని కలపాలని అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పునర్విభజన సమయంలో బాపట్ల జిల్లాగా చేయడం జరిగిందన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న దర్శి నియోజకవర్గాన్ని 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్కాపురం జిల్లాలో కలపకుండా 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలు జిల్లాలో కలపటం చాలా తీవ్రమైన అన్యాయమని అన్నారు. ప్రభుత్వం మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు కానీ ఈ ప్రాంతంలో ఉన్న దర్శి నియోజకవర్గాన్ని ఒంగోలులో కలపటం, యర్రగొండపాలెం నియోజకవర్గానికి అతి సమీపంలో ఉన్న శ్రీశైలం మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలపకపోవడం తీవ్రమైన అన్యాయమని అన్నారు. ఇలా చేయని పక్షంలో ప్రజాసంఘాలను కలుపుకొని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, వై వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల న్యాయ పోరాటాన్ని అణిచే కుట్రలు ?నపకలాపాలు కుంజ శ్రీనుపై దాడి, తప్పుడు కేసులు దారుణం: పీఠ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం ఆదివాసి హక్కులు, జీవన భద్రత కోసం పోరాడుతున్న నాయకులపై నేడు జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటుగా మారుతున్నాయంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. శనివారం రాజవొమ్మంగిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రంపచోడవరం మండలం నర్సాపురం ప్రాంతంలో నల్లరాయి క్వారీల కారణంగా రెండు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. క్వారీల పేలుళ్లవల్ల ఇళ్లు పగిలిపోవడం, ఆస్తి నష్టం కలగడం, భయాందోళనలతో ప్రజలు జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై ఆదివాసి ప్రజలు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శాంతియుతంగా న్యాయం కోసం ఉద్యమం సాగిస్తున్న సమయంలోనే, మైనింగ్ మాఫియా మరియు అధికార యంత్రాంగం కలిసి కుట్రపూరితంగా దాడులు జరిపిస్తున్నాయనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవల ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీనుపై విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా, దాడికి పాల్పడిన వారిపై కాకుండా బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టడం ఎలాంటి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇది మొత్తం ముందే రచించిన స్క్రిప్ట్ ప్రకారం కొంతమంది అధికారులు, మైనింగ్ దందాదారులు కలిసి అమలు చేస్తున్న కుట్రగా ఆదివాసీ ప్రజానీకం భావిస్తోందని స్పష్టం చేశారు. న్యాయం కోసం గొంతెత్తిన వారిపై కక్షపూరిత దాడులు చేయించడం, తప్పుడు కేసులతో బెదిరింపులకు పాల్పడటం తక్షణమే ఆపాలని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పీట ప్రసాద్ డిమాండ్ చేశారు. అలాగే ప్రజలను రెచ్చగొట్టి పరిస్థితిని ఉద్రిక్తం చేసిన అధికారులపై, ముఖ్యంగా రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ అధికారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన గట్టిగా కోరారు. ఈ సమావేశంలో అన్నిక శ్రీను, కరుణాకర్, విలాస్ తదితర కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# గ్రామ బహిష్కరణను తప్పుదోవ పట్టించిన పోలీసులు "మాకు న్యాయం చేయండి ఎస్పీ సార్" అంటూ గంగాభవాని కుటుంబ ఆవేదన



**రంపచోడవరం, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లానల్లరాయి క్వారీల కారణంగా తమ ఇల్లు పాడవుతున్నదని అధికారులకు ఫిర్యాదు చేసినందుకు తమ కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేశారని, ఆ విషయాన్ని కూడా పోలీసులు కావాలని తప్పుదోవ పట్టించారని దిరిసనపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నల్లరాయి క్వారీల వల్ల తమ ఇంటికి తీవ్ర నష్టం జరుగుతున్న విషయమై గతంలో రంపచోడ ఐటిడీపీఓ కార్యాలయం కు ఫిర్యాదు చేశామని, ఆ ఫిర్యాదు చేసినందుకే తమపై గ్రామ పెద్దలతో కలిసి కుట్ర పన్ని తమ కుటుంబాన్ని గ్రామం నుంచి బలవంతంగా వెలివేశారని వారు ఆరోపించారు. ఈ ఘటనపై రంపచోడవరం పోలీస్ స్టేషన్, ఐటిడీఏ మరియు కలెక్టర్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని వాపోయారు.

**మీటింగ్ల పేరుతో బెదిరింపులు%ో% చివరకు గ్రామ బహిష్కరణ**

ఈ నెల 17వ తేదీన ఫిర్యాదు చేసినప్పటి నుంచి 17, 18, 19 తేదీల వరకూ గ్రామంలోని కొంత మంది పెద్దలు "మీటింగ్"ల పేరుతో తమను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. 19వ తేదీ నాడు తమ కుటుంబాన్ని అధికారికంగా గ్రామం నుంచి వెలివేశారని, అంతేకాక గ్రామంలోకి తిరిగి రావాలంటే రూ.20,000 చెల్లించాలి అని బెదిరింపులు కూడా చేశారని వారు వెల్లడించారు.

**అధికారుల పరిశీలన అనంతరం దాడులు**

ఈ నెల 24వ తేదీన మళ్లీ ఐటిడీఏ అధికారులకు ఫిర్యాదు చేయగా, అదే రోజు సాయంత్రం మైనింగ్ ఏడీ, రంపచోడవరం ఎమ్మార్వో తదితరులు గ్రామానికి వచ్చి క్వారీ వల్ల తమ ఇంటికి జరిగిన నష్టాన్ని పరిశీలించారని తెలిపారు. అధికారులు "కేవలం పరిశీలన కోసమే వచ్చాం" అని చెప్పినా, ఆ తర్వాత గ్రామస్తులను రెచ్చగొట్టి తమపై దాడి చేయించారని ఆరోపించారు. ఆ దాడిపై కూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, దాడికి గురైన తమపైనే కక్షపూరితంగా కేసులు నమోదు చేయడం తీవ్ర అన్యాయం అని వారు వాపోయారు.

**గ్రామ బహిష్కరణ లేదంటూ ఎస్ఐ దాటి వేయడం**

గ్రామ బహిష్కరణ కేసుపై రంపచోడవరం ఎస్ఐను ప్రశ్నించగా, "అటువంటి కేసే లేదు" అంటూ దాటవేశారని, మరుసటి రోజు డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి స్టేట్‌మెంట్లు తీసుకున్నప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు. అనంతరం ఎస్పీ పాడేరుకు డీఎస్పీ ఇచ్చిన నివేదికలో "గ్రామ బహిష్కరణ జరగలేదని, కేవలం ఇరువర్గాలపై గొడవల కేసులు మాత్రమే పెట్టామని" పేర్కొనడాన్ని గంగాభవాని కుటుంబం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

**"గ్రామ బహిష్కరణ వాస్తవం%ో% పోలీసులు, అధికారులే కారణం"**

గ్రామ బహిష్కరణ జరిగిన రోజే పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే మాపై దాడులు జరిగేవి కావని, తమపై దాడులు జరగడానికి పోలీసుల నిర్లక్ష్యం కూడా కారణమేనని వారు ఆరోపించారు. మైనింగ్ మాఫియా, రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడీ కలిసి కక్షపూరితంగా తమపై దాడి చేయించారని, దీనికి రంపచోడవరం ఎస్ఐ పరోక్ష సహకారం కూడా ఉందని వారు ఆరోపణలు గుప్పించారు.



3

Mandal visited the house and caused enquiry on her Petition. that she informed above to Kunjam Srinu. On Dt: 24-11-2025 above respondents came to her house abused her and beat her. Dt: 25-11-2025 that the said Kunjam Srinu reported the matter Rampachodavaram Police Station on behalf of Petitior Rampachodavaram Police registered a Case to that effect.,

**Findings**:

(1). The petitioner's family resides in Darasinapalli Village, where a metal quarry is functional.

(2).Due to blasting, cracks reportedly appeared in some villagers' houses.

(3). A quarrel occurred between the petitioner and the respondents.

(4).Based on the written report of Kunjam Srinu, Crime No.116/2025 was registered on 25.11.2025.

(5). Based on the ... was also ...ered on the same day.

(6). The Tahsildar, Rampachodavaram Mandal, enquired into the allegation of social boycott and reported that no such social boycott had taken place.

(7). The Assistant Director, Mines Department, conducted an enqui... ...ding quarry operations.

**Conclus...**

In view of the above facts and circumstances, it is submitted th... no separate case needs to be registered, as two cases are alrea... registered and are under investigation. Hence, the petition may kin... be ordered to be closed.

Yours faithfully,

(G.S.Prasanth)
Sub-Divisional Police Officer
Rampachodavaram Sub-Divisio...
Rampachodavaram
(ASR Dist.,)

3 of 3

Encl: (1) Copy of reference along with Statements of the Petitioner

**ఎస్పీకి విజ్ఞప్తి %-% ప్రత్యేక అధికారి నియమించాలి**

ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారిని నియమించి గ్రామ బహిష్కరణ కేసును నమోదు చేయాలని, తమపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, దాడులకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గంగాభవాని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఎస్పీని కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న 500 కిలోల నిషేధిత పొగాకు ఉత్పత్తుల వాన్ ను పట్టుకున్న యానం పోలీసులు యేసురాజు, శివశంకర్



**యానం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** యానాం మెట్టకూరు మూడుతూముల వద్ద పోలీసులు అనుమానాస్పద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పెద్ద పరిమాణంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడ్డాయి. ఎ.పి 39 టి.ఆర్ 3815 నంబర్ టాటాఏస్ వాన్‌లో సుమారు 500 కిలోల నిషేధిత పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి.వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయాలని వ్యాన్ డ్రైవర్ రమేష్ (38)కోరింగ ఆంధ్రప్రదేశ్ వ్యక్తియని నిషేధిత పొగాకు వైజాగ్ నుంచి తీసుకొచ్చి యానాం ప్రాంతంలో అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు తెలిపారు. వాహనమును సీజ్ చేసి ఈఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని ఇంతభారీగా నిషేధిత పొగాకు యానాంలో పట్టుకోవడం ఇదే తొలిసారని,యానాం పోలీసులు భవిష్యత్తులో కూడా కఠినచర్యలను కొనసాగిస్తామని తెలిపారు. ఈనిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాను పట్టుకున్న యానాం పోలీసులు పబ్బినీడి ఏసురాజు ఎస్.జి. హెచ్.సి 2960, హెూంగార్డ్ మెల్లం శివ శంకర్ 2521 ఎస్పై-పునీత్ రాజ్ ల బృందాన్ని ఎస్పీ- వరదరాజన్ అభినందించారు.

## తోలేటి వారి పుట్టినరోజు వేడుకలో మురళీ రాజు




**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 30):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు మురళిరాజు గెస్ట్ హౌస్ దగ్గర జరుగుచున్న ఒమ్మంగి గ్రామానికి చెందిన తోలేటి శేఖర్ కుమారుడు రామ్ క్రిషన్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై రామ్ క్రిషన్ తో కేక్ కటింగ్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి రామ్ క్రిషన్ ని ఆశీర్వదించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు %ఁ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు గంట లచ్చబాబు(బుజ్జి )గారు,నార్లంక వెంకన్నబాబు మెత్తన వీరబాబు ముమ్మిడి వీరబాబు సుంకర తమ్మా రావు ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు నల్ల వెంకటేష్ కోలా సూరిబాబు ,దోమలంక బాబ్జి ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెలిజర్ల గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్నా.. నన్ను ఆశీర్వదించండి వెలిజర్ల గ్రామ ప్రజలారా..

వెలిజర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆర్. బాబు నాయక్

అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా మీ ఆర్ బాబు నాయక్



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వెలిజర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి మీ మద్దతును కోరుకుంటున్నాను అని వెలిజర్ల గ్రామానికిచెందిన ఆర్ బాబునాయక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలిజర్ల గ్రామంపై పూర్తి గా అవగాహన ఉన్న నాయకుడిగా చదువుకున్న వ్యక్తిగా గ్రామపంచాయతీ వ్యవస్థపై అవగాహన కలిగిన వ్యక్తిగా గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి కొట్లాడే నేతగా మీ ముందుకు వస్తున్నాను ప్రజలారా ఆదరించండి ఆశీర్వదించండి అని వెలి జర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆర్ బాబు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నేతలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బావా జీపేటని నూతన పంచాయతీ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి పత్రం అందజేసిన వెదురుపాక, బావాజీ పేట అఖిలపక్ష నాయకులు




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశవ ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ను వెదురుపాక, బావాజీపేట అఖిలపక్ష నాయకులు కలిసి బావాజీపేటను నూతన పంచాయతీ ఏర్పాటుగా చేయాలని వినతిపత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించి జిల్లా పంచాయతీ అధికారులతో మాట్లాడి సాధ్యాసాధ్యాలను చర్చించారు. వారు పంచాయతీలు విభజించే ప్రక్రియ ప్రారంభమైందని కాబట్టి ఈ పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకి తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే అఖిలపక్ష నాయకులను గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం చేసి ఇవ్వాలని దానితో నా లెటర్ పెట్టి పంచాయతీని విభజించే ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు పిల్లా చంటిబాబు, అఖిలపక్ష నాయకులు ఎస్ బాబు, బోట్ల రామకృష్ణ, కొత్తల వీర అప్పారావు, గొర్రెల శ్రీను, కోర్రెపల్లి అప్పలస్వామి, గొంతెన అప్పలస్వామి, గొంతెన రామకృష్ణ, వెదురుపాక సర్పంచ్ దాసరి నాగ విష్ణు, సలాది సత్యనారాయణ, దాసరి నరసింహ, కొప్పాక లక్ష్మణరావు, తాలపు రెడ్డి సూరిబాబు, కొప్పాక అబ్బులు, బొంతపల్లి అంజిబాబు,తాలపు రెడ్డి రాంబాబు, గాడే దుర్గాప్రసాద్,తాలపు రెడ్డి మణికంఠ , విరోతి అప్పారావు, సియాధుల వెంకటరమణ,తదితర అఖిలపక్ష నాయకులందరూ పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల మాజీ జడ్పీటిసి మొగతడకల లక్ష్మీ రమణి పాదయాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఎన్నికల నాడు మొక్కును చెల్లించుకునేందుకు

ద్వారకా తిరుమల నుండి సింహాచలం పాదయాత్ర

వసతి, భోజన వసతి ఏర్పాటుచేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ద్వారకాతిరుమల మాజీ జడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి గత ఎన్నికల్లో నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని సింహాచలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని పాదయాత్రగా వస్తానని మొక్కుకుని , ఆ మొక్కు తీర్చడానికి ద్వారకా తిరుమల నుండి సింహాచలం వరకు పాదయాత్ర చేస్తూ శుక్రవారం సాయంత్రకి జగ్గంపేట చేరుకోవడం జరిగింది. స్వాగతం బృందానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ స్వాగతం పలికి వారి పాదయాత్ర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి బృందానికి రాత్రికి పడుకోవడానికి వసతి భోజనం వసతి కల్పించి వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నాగేంద్ర చౌదరికి సూచించారు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తెలుగుదేశం యువనాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి పాదయాత్ర బృందానికి మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సి వారికి అన్ని ఏర్పాట్లు చేశారు. సింహాచలం వెళ్లే వరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సింహాచలం చేరేవరకు వారికి మార్గ మధ్యలో వారు బస చేయడానికి భోజనం వసతి ఏర్పాట్లు ఆయా నియోజకవర్గాల్లో నియోజవర్గ శాసనసభ్యులకు ఫోన్ ద్వారా మాట్లాడి వారికి సింహాచలం స్వామిని దర్శనం చేసుకుని వరకు అన్ని ఏర్పాటులో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, మారిశెట్టి రాధా, బద్ది సురేష్, పాలచర్ల మంగారావు, కొంద్రోతు శ్రీను, నకిరేడ్డి సూర్యావతి,గొర్ల వీరబాబు కొట్టేటి సత్తిబాబు ముచ్చుపల్లివీర్రాజుతదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లి గౌరీ దేవి అమ్మవారి జాతర మహెూత్సవానికి రావాలని గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్రను ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 30):** పెద్దనాపల్లి పెద్దనాపల్లి గ్రామంలో జరగనున్న శ్రీ గౌరీ దేవి అమ్మవారి జాతర మహెూత్సవానికి గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్రని అనకాపల్లి వారి స్వగృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు రావాలని ఆహ్వానించిన కమిటీ సభ్యులు వేగి వీర ప్రభాకర్,వేగి నగేష్,పెంటకోట శ్రీను,మళ్ళ మురళీకృష్ణ,పెంటకోట తేజ,పొలమరశెట్టి సాయి

## ఏకే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం తాడి అమృత కుమార్




**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం ఏకే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ తాడి అమృత్ కుమార్ ఆదివారం ఇటీవల యాక్సిడెంట్లో అనారోగ్యానికి గురైన విద్యార్థినికి తన సొసైటీ నుండి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకే వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు మా సొసైటీ నుండి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రమైన నాతవరం గ్రామంలో ఎస్సై వై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో యువతను సానుకూల దశగా ప్రోత్సహించేందుకు పోలీస్ మైత్రి క్రీడలు పేరుతో క్రీడా పోటీలను ఆదివారం నాతవరం ఫారెస్ట్ గ్రౌండ్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత ఆరోగ్యవంతమైన జీవన విధానము పెంపొందుతుందని ఆయన అన్నారు పోలీసు విభాగం ప్రజల మధ్య మైత్రి బంధం బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో యువత శెట్టి లోవ శెట్టి గోపి పిన్ని రెడ్డి వాసు ఇట్టం శెట్టి బుజ్జి యువకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం.ఆర్.ఎఫ్,చెక్కులను పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలోని ఆయన నివాసం నందు నాదెండ్ల మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. 19 మంది లబ్ధిదారులకు రూ.7.1 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అలానే ముందస్తు చికిత్స నిమిత్తం పట్టణానికి చెందిన మూడవత్ లక్ష్మీ భాయి కి 70వేల రూపాయల ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, వలేటి హిమవంతరావు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో ఆదివారం నర్సీపట్నం డిఎస్పి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చట్టాలు గురించి వివరించి అనంతరం గంజాయి అక్రమ రవాణా కి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని యువత మేలుకో గంజాయి వద్దు బ్రో అని నినాదం ఇచ్చి ట్రాఫిక్ సైబర్ క్రైమ్ బాల్య వివాహాలు చేస్తే చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరిస్తూ ఫోక్సో చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆటోని ఢీకొన్న టాటా ఏసీ ఏసీ



**చెరుకుపల్లి ,నవంబర్ 30 ( అఖండ భూమి న్యూస్ ) :** ప్రయాణికులు తో వెళ్తున్న ఆటో కోళ్లతో వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొన్న సంఘటన చెరుకుపల్లి - తెనాలి రోడ్ లో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని రాంభట్ల వారి పాలెం గ్రామానికి చెందిన నలుగురుప్రయాణికులు తిరుపతి దర్శనానికి వెళ్లే నిమిత్తం ఆటోలోతెనాలి వెళ్తుండగా చెరుకుపల్లి వైపు కోళ్ల లోడుతో వస్తున్న టాటా ఏసీ వాహనం ఆదివారం తెల్లవారుజామున ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు, ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన ప్రమాదంపై చెరుకుపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో వేల్పుల ఆనంద్ కుమార్ ఐఆర్ఎస్ గారికి సన్మానం...



**నందికొట్కూరు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వెలుగోడు వాస్తవ్యులు శ్రీ వేల్పుల ఆనంద్ కుమార్ సార్ గారు ఐఆర్ఎస్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఈరోజు మాల మహానాడు నాయకులు డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో మరియు కమిటీ సభ్యులందరితో పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పెరుమాళ్ళ మధు, బండారి శ్రీను, నల్లమల ఏసన్న, శేఖర్, శెట్టి కిషోర్,ధర్మరాజు చెరుకు నడిపెన్న, మల్రెడ్డి రవికుమార్,కేడెము ఏసురత్నం, విల్సన్, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌పై వీడియో దాడిని APGEA ఖండన




**నందికొట్కూరు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులపై సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియోపై ప్రభుత్వోద్యోగుల సంఘం %ఝా+జూా% తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజాయితీ, నిష్పక్షపాతంగా పనిచేసే తహశీల్దార్‌ను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేయడం ఖండనీయమని పేర్కొంది. %ఝా+జూా% తాలూకా అధ్యక్షుడు నరసరాజు మాట్లాడుతూ అనుమతులేకుండా దొంగచాటుగా వీడియో రికార్డ్ చేసి, దాన్ని కట్ చేసి తప్పుదోవ పట్టించేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు అధికారిక ఫిర్యాదు సమర్పించనున్నట్లు తెలిపారు.కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సమయంలో తీసిన వీడియోను వక్రీకరించి, ఉన్నతాధికారిని దూషించినట్లు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం పూర్తిగా దురుద్దేశపూర్వకమని %ఝా+జూా% నాయకులు తెలిపారు. తహశీల్దార్ శ్రీనివాసులు ఎట్టి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టంచేశారు.రెవెన్యూ రికార్డులను మార్చేందుకు ఒత్తిడి చేయడం సాధ్యం కాకపోవడంతో కొంతమంది వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఈ రకమైన అసత్య ప్రచారానికి పూనుకున్నారని సంఘం విమర్శించింది. నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగులకు %ఝా+జూా% ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పునరుద్ఘాటించారు.

# జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఏపీ డబ్ల్యు జే ఏస్ కృషి



**చెరుకుపల్లి ,నవంబర్ 30 ( అఖండ భూమి న్యూస్ ) :** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఏపీ డబ్ల్యు జేఎస్ కృషి చేస్తుందని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ చౌదరి అన్నారు. ఆదివారం చెరుకుపల్లిలోని లిటిల్ హార్ట్స్ పబ్లిక్ స్కూల్లో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు .సమావేశానికి జిల్లా అధ్యక్షులు కూరేటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జర్నలిస్టులు అనేక రకాల వృత్తి, ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం అక్రిడేషన్లు మంజూరులో చిన్న పెద్ద మీడియా తారతమ్యాలను చూస్తుందని ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. అదేవిధంగా దశాబ్దాల కాలంగా జర్నలిస్టులకు నివేశ స్థలాలు మంజూరు చేయకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని సమస్యను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ ఐకమత్యంగా ఉండాలని ఏపీడబ్ల్యూజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కే రామారావు అన్నారు .యూనియన్ నిజాయితీగా, నిబద్ధతగా పనిచేస్తూ సమస్యల సాధన కోసం మాత్రమే పని చేస్తుందని మీడియా ఇంచార్జ్ కే కోటేశ్వరరావు అన్నారు. జర్నలిస్టులకు సమస్యలు ఎదురైనప్పుడు మిగిలిన వారందరూ కూడా ఆయా సమస్యలను పరిష్కరించడంలో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని అప్పుడే మన హక్కులను మనం సాధించుకోగలుగుతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడిగా ఉప్పలపాటి వెంకటసుబ్బయ్యను, గౌరవాధ్యక్షుడుగా కోటా విజయ్ కుమార్ ను, కార్యదర్శిగా పేరం శంకర్ ను, ట్రెజరర్ గా బాజీరెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశంలోని సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగింది. అనంతరం హక్కుల సాధన యూనియన్ ప్రధమ కర్తవ్యం అని సభ్యులతో నినాదాలు చేశారు. సమావేశంలో చెరుకుపల్లి , అమృతలూరు, భట్టిప్రోలు, రేపల్లె ,నగరం ,కర్లపాలెం, బాపట్ల జిల్లాలోని పలు మండలాల మీడియా ప్రతినిధి పాల్గొన్నారు.

# మర్రి వేముల లో రైతన్నా ,మీ కోసం కార్యక్రమం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**పుల్లల చెరువు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం మర్రివేముల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి పాంపేట్లు పంచి రచ్చ బండ దగ్గర రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రైతులకు సంవత్సరానికి 20 వేలుపెట్టుబడి సాయం ఇస్తామని మాట ఇచ్చినట్టుగానే కూటమి అధికారంలోకి రాగానే మొదటి విడతలో 7వేలు ఇచ్చామని, మరల రెండో విడత 7 వేలు జమ చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఎన్టీఆర్ పెన్షన్ పెంపు, మహిళలకు తల్లికి వందనం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బసు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. అదేవిధంగా పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రభుత్వం కూట మి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని అధ్యక్షులు పోట్ల గోవిందు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంటే వైసీపీ నేతలు ఓర్చుకోలేక అసత్యాపు ప్రచారాలు, అబద్దాపు మాటలు చెపుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.5 సంవత్సరా లు వైసీపీ జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్రంలో అభివృద్ధి చేయటం చేతగాక పోవడంతో ప్రజలు ప్రతిపక్ష హెూదా క వాడా ఇవ్వలేదని ఎద్దేవాచేశారు మం చిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజ లు అండగా ఉండాలని అన్నారు. చరి త్రలో ఎప్పుడు లేని విధంగా రైతులకు పురుగు మందులు వాడకానికి డ్రోన్ యంత్రాలు అందిస్తుందని,కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో మా ర్పులు గమనిస్తూ వ్యవసాయ యాంత్రికరణలు, రాయితీలు, పెట్టు బడి సాయం అందిస్తు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు , యర్రగొండపాళెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , జనసేన అధ్యక్షులు కొఠారి అచ్చయ్య , కాకర్ల కోటయ్య , రెంటపల్లి సుబ్బా రెడ్డి , పయ్యావుల ప్రసాదరావు , గజవల్లి భాస్కర్ రావు , లక్ష్మణ్ , %వీణా% , వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు......

# జగ్గంపేట ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీస్ వద్ద ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు






**నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలో ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం వద్దజగ్గంపేట డివిజన్ 327 యూనియన్ వారి ఆధ్వర్యంలో ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గంపేట డివిజన్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆత్మార్పణ చేసుకున్న మహనీయుడు మరియు విద్యుత్ కార్మికుడు కష్టాన్ని తెలిసిన వ్యక్తి అటువంటి వ్యక్తి వర్ధంతి జరుపుకోవడం మాకు చాలా గర్వకారణమని తెలిపారు.మరియు 327 యూనియన్ గౌరవ అధ్యక్షులు డి. రామకృష్ణ మరియు మాజీ డివిజన్ అధ్యక్షులుడి.సూరిబాబు మరియు డివిజన్ కార్యదర్శి జి .రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ అటువంటి మహనీయుడు వర్ధంతి జరుపుకోవడం మాకు చాలా గర్వకారణం అని వారి వర్ధంతిని పురస్కరించుకుని పేదవారికి దుప్పట్లు ఆహారం అందించడం జరుగుతుందని ప్రతి ఏటా ఈ కార్యక్రమం నవంబర్ 30న జరుపుతున్నామని అటువంటి మహనీయుడు విద్యుత్ కార్మికుల కోసం కోసం తన ఆత్మార్పణ చేసుకున్నాడని వారు పని చేసే వేళల్లో కార్మికుల కోసం నిరంతరం శ్రమించే వారిని కార్మికుడు శ్రేయస్సు కోసం ఆయన అంతటి ఆత్మ త్యాగాన్ని చేశాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట డివిజన్ అధికారులు కార్మికులు ప్రజలు, మరియు 1104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. రాంబాబు, ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులుజి.రాజాబాబు, జగ్గంపేట డివిజన్ అధ్యక్షులు కే. రామకృష్ణ ,ఎమ్మెస్ నాయుడు కే. సురేష్, బి.వెంకటరమణ లైన్మెన్ లు, అసిస్టెంట్ లైన్మెన్ లు మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో కత్తిపూడి-శంఖవరం రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు- వెన్నా శివ,పర్వత సురేష్





**ప్రత్తిపాడు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలంలో కత్తిపూడి నుండి శంఖవరం వరకు రూ.98 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డుకి మరమ్మత్తులు,సింగిల్ లేయర్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,సీనియర్ నాయకులు పర్వత సురేష్ కృతజ్ఞతలు తెలియచేశారు.శంఖవరంలో పర్వత సురేష్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రోడ్డులో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మాణపు పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆదేశించడం ఆమె సుపరిపాలనకు నిదర్శనమన్నారు.ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు రుణపడి ఉంటామని సీనియర్ నాయకులు బద్ది రామారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల పార్టీ అధ్యక్షుడు ఈగల దేవుళ్ళు,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి అన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో అవగాహన ర్యాలీలో సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మి కాంతం



**ప్రత్తిపాడు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పి జి బిందు మాధవ్,పెద్దాపురం డిఎస్ శ్రీహరిరాజు ఆదేశాలతో సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో 'ఫిట్ ఇండియా-సండే ఆన్ సైకిల్ ర్యాలీ'లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ సైకిల్ తొక్కుతూ నిర్వహించారు.ఆరోగ్యవంమైన సమాజాన్ని నిర్మించేందుకు,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన సైకిల్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకూ కొనసాగింది.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సిఐ బి ఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈగల్ ను ఏర్పాటుచేసి డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు.ఈగల్ నేతృత్వంలో జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదంటూ యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.డ్రగ్స్ కు బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఎవరికైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు

# అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఘాట్ రోడ్డులో లోయలోకి బోల్తాపడ్డ వ్యాన్ ఒకరి మృతి, పలువురికి తీవ్రగాయాలు




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని దేవీపట్నం మండలం సమీపంలో ఓ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అంగులూరి ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పి లోయలోకి బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు అయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు, దేవీపట్నం మండల పరిధిలోని గండి పోచమ్మ ఆలయం కు ఆరాధన నిమిత్తం వెళ్లిన భక్తులు తిరిగి వస్తుండగా, అంగులూరు ఘాట్ రోడ్ వద్ద ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కొండ ప్రాంతంలోని మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వ్యాన్ నేరుగా లోయలోకి దూసుకెళ్లిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

**ప్రమాద స్థలంలో అల్లకల్లోలం క్షతగాత్రులకు తక్షణ సహాయం**

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని లోయలో నుంచి బయటకు తీసి సమీప ఆస్పత్రికి తరలించారు. గాయపడిన కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**ఒకరి మృతి మరింత సమాచారం రావాల్సి ఉంది**

ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణ కాగా, మరికొంత మంది తీవ్రంగా గాయపడిన విషయం అధికారికంగా వెలువడింది. అయితే ఇద్దరు మృతి చెందినట్లు కూడా అనధికారిక సమాచారం వినిపిస్తోంది. దీనిపై అధికారులు పూర్తి వివరాలు విడుదల చేయాల్సి ఉంది.

**ఘాట్ రోడ్లలో పెరుగుతున్న ప్రమాదాలు**

ఈ ఘటన మరోసారి ఘాట్ రోడ్లలో ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు రేపుతోంది. సరైన భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, డ్రైవింగ్ నియంత్రణ లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసులు దర్యాప్తు ప్రారంభం**

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# సుఖమయ జీవన విధానానికి సోపానం- భగవద్గీత పఠనం

గీతాజయంతి సందర్భంగా భగవద్గీత శ్లోక పోటీలు

విజేతలకు బహుమతులు ప్రధానం

టిటిడి ప్రోగ్రామ్ అసిస్టెంట్ చల్లా సత్యనారాయణ





**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా విశాఖ ఎంవిపి కాలనీలో గల హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో మూడు విభాగాలుగా భగవద్గీత పోటీలు నిర్వహించారు. 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగం, 10 ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయం దైవాసుల సంపద్విభాగయోగం శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వారికి భగవద్గీత ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 6 నుండి 9 తరగతి వారికి నిర్వహించిన శ్లోక కంఠస్థ పోటీలలో ప్రథమ విజేతగా బేతాని పాఠశాల ఆరవ తరగతి విద్యార్థి అక్షయ దత్త, ద్వితీయ విజేతగా శ్రీ చైతన్య పాఠశాల ఆరవ తరగతి విద్యార్థి డి ఆదిత్య, తృతీయ విజేతగా మధురవాడ ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని చేతల్ ఆరాధ్య గెలుపొందారు. 10, ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రథమ విజేతగా ఏవిఎన్ కాలేజ్ విద్యార్థి నాగ దిలీప్, ద్వితీయ విజేతగా శ్రీ చైతన్య పాఠశాల చెందిన మోక్షిత్ గెలుపొందారు. భగవద్గీత ఉపన్యాస విభాగంలో ప్రథమ విజేతగా ఎన్ మల్లీశ్వరి, ద్వితీయ విజేతగా బీటీ కృష్ణవేణి, తృతీయ విజేతగా ఏ కాశీ విశ్వేశ్వరరావు ఎంపికయ్యారు. విజేతలకు ప్రథమ బహుమతిగా 1116, ద్వితీయ బహుమతిగా 816, తృతీయ బహుమతిగా 516 రూపాయలు నగదు తో పాటు జ్ఞాపికలు రామాయణ గ్రంథాలు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ సత్యనారాయణ తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా పద్మజ, మురళీకృష్ణ, ఆంజనేయ మూర్తి, దత్తాత్రేయ, పరదేశి నాయుడు లు వ్యవహరించారు. పురాణ పండితులు స్వాతి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధార్మిక కమిటీ సభ్యులు రమాదేవి, ముళ్ళపూడి సత్యనారాయణ, సత్యకుమార్, పి ఆర్ విశ్రాంత ఇంజనీర్ పరదేశి నాయుడు, శర్వాణి స్కూల్ అధినేత జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపైనే యువకుడి రక్తపాతం చేతబడి అనుమానంతో బంధువే హంతకుడిగా ఆరోపణలు



**గోకవరం, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లాలోని కోరుకొండ మండలం పరిధిలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలాన్ని రేపింది. దోసకాయలపల్లి గ్రామానికి చెందిన పిల్లి ఆనంద్ (30) అనే యువకుడిని నడిరోడ్డుపైనే కత్తితో అతి క్రూరంగా నరికి హతమార్చిన ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. మృతుడి బంధువుల వివరాల ప్రకారం, ఈ హత్యకు పాల్పడిన వ్యక్తి వరుసకు బావమరిది అవుతాడని, అలాగే ములకల్లంక గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇద్దరి మధ్య కొంతకాలంగా కుటుంబపరమైన విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో, “చేతబడి చేస్తున్నాడు” అనే అనుమానంతోనే ఈ దారుణానికి పాల్పడ్డట్టు ప్రాథమికంగా తెలుస్తోంది.

**రోడ్డుపైనే పాశవికం స్థానికుల్లో భయాందోళన**

ఆనంద్ పై నడిరోడ్డుపై కత్తితో వరుసగా దాడి చేసి, రక్తపు మడుగులో పడేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**అనాథలైన చిన్నారులు కన్నీరుమున్నీరు కుటుంబం**

మృతుడు ఆనంద్ కు భార్యతో పాటు ఇద్దరు చిన్ని కుమారులు ఉన్నారు. కుటుంబానికి అన్నదాతగా ఉన్న ఆనంద్ మృతి చెందడంతో ఆ కుటుంబ భవిష్యత్తు అంధకారమయమైందని బంధువులు కన్నీరుమున్నీరుగాపోతున్నారు. “ఒక్కసారిగా జరిగిన ఈ దారుణం మా కుటుంబాన్ని పూర్తిగా నేలకొట్టింది” అంటూ వారు గుండెవిదారకంగా వాపోయారు.

**చేతబడి అనుమానమే హత్యకు కారణమా?**

ఈ హత్య వెనక అంధవిశ్వాసమే ప్రధాన కారణమా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. చేతబడి చేస్తున్నాడనే అపవాదుతోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్టు ప్రాథమిక విచారణలో స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భారీగా తగ్గిన కొబ్బరి ధరలు...



**హైదరాబాద్ నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** గత కొంతకాలంగా విపరీతంగా పెరిగిన కొబ్బరి ధరలు ప్రస్తుతం భారీగా పతనం అయ్యాయి. కోనసీమ జిల్లా అంబాజీపేట మార్కెట్లో 1000 పచ్చి కొబ్బరికాయల ధర 14 వేలకు పడిపోయింది, రెండు నెలల కింద 28 వేల వరకు దీపావళి, కార్తీక పౌర్ణమి పండుగల సందర్భంగా విపరీతంగా పెరిగిపోయింది. పండుగలు ముగియడంతో పాటు శుద్రమౌఢ్యమి ప్రారంభం కావడం వల్ల ఎగుమతులు తగ్గిపోయి, ధరలు పడిపోయాయి. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఎగుమతులు పెరగడంతో ధరలు తగ్గాయని మార్కెట్ వర్గాల అంచన.....

# కొండాపురం 7వ వార్డు మెంబర్ గా గడ్డం యాదయ్య నామినేషన్...!!!



చండూరు మండలం ఎ చండూరు మండలం కొండాపురం 7వ వార్డు మెంబర్ గా గడ్డం యాదయ్య శనివారం నామినేషన్ దాఖలు చేశారు...రిటర్నింగ్ అధికారిణి నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు... కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థినిగా నామినేషన్ వేశానని యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు...

# నేడు అయ్యప్ప స్వామి మాలదారుల గిరి ప్రదక్షణలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**యాదగిరిగుట్ట నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి కొండ చుట్టూ నేడు ఉదయం ఉదయం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పాల్గొననున్నారు. గిరిప్రదక్షిణ లో స్వామి వారి భక్తులు, అయ్యప్ప మాలదారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అయ్యప్ప మలదారులు కోరారు...

# బెల్లంపల్లిలో రోడ్డు వెడల్పు కారణంగా నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయాలి

డిసెంబర్ 02న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

బెల్లంపల్లి రోడ్డు వెడల్పు బాధితుల పోరాట కమిటీ



**బెల్లంపల్లి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ బజార్లోని రోడ్డు వెడల్పు కారణంగా నష్టపోతున్న బాధితులతో కలిసిఆదివారం బెల్లంపల్లి రోడ్డు బాధితుల పోరాట కమిటీ కన్వీనర్ చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణంలో రోడ్ల వెడల్పు పేరుతో ప్రభుత్వం అధికారులు విధ్వంసానికి పాల్పడుతూ బెల్లంపల్లి పట్టణ ఉనికినే లేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.నెల రోజుల క్రితమే అనేక షాపులను,చిరు దుకాణాలను కూల్చివేసి వందలాది మందిని రోడ్డుపాలు చేయడం జరిగింది. నేటికీ బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టలేదు,మరోపక్క ఇతర ప్రాంతాల్లో షాపులను ఇళ్ళను కూల్చివేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.వీటిని వెంటనే ఇలాంటి చెర్రీ వెంటనే విరమించుకోవాలని డిసెంబర్ 2న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రోడ్డు బాధితుల పోరాట కమిటీ సభ్యులు ఎండి.గౌస్ బాయ్,బొడ్డు శకుంతల,షేక్ ఖాజా బాబా,సులేమాన్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బద్రె మైసమ్మ కళ్యాణం....



**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని కొలుపాక రోడ్డు వద్ద గల పర్య మైసమ్మ, మైసా సుర కళ్యాణము ఆదివారం నాడు ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సమక్షంలో డప్పు చప్పుళ్ళు, వాయిద్యాల మధ్య పంబాల పంతులు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉదయం తెల్లవారు నుండి కళ్యాణం ఏర్పాట్లను నిర్వాహకులు నిర్వహించారు. అమ్మవారికి ముందుగా మహిళలు తీసిన అనంతరం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మైలపోలు పోసి, ముత్యాల పటం వేశారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. లగ్నంపోలులోకి అమ్మవారిని తీసుకువచ్చిన కమిటీ సభ్యులు అమ్మవారి కాళ్లు కడిగి కన్యాదానం చేశారు. ఈ సందర్భంగా పంపాల పంతులు ఇమ్మడి రాజు, భరత్ కుమార్, బద్రీనాథ్, దాసరి ప్రశాంత్, భూపతి చంద్ర పీఠం వేసి, గుమ్మడి కాయలు బలి ఇచ్చి, అమ్మవారికి బోనాలు సమర్పించడంతో పండుగ వేడుకలు ముగిశాయి. ముందుగా ఆలయ పరిసర ప్రాంతం మామిడి తోరణాలు, వివిధ రకాల పూలు, కొబ్బరి మట్టలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కందుల నరసింహారావు, సిద్దంకి మాధవరెడ్డి, కొరటూరి ఇస్తారి, గుజ్జ బిక్షపతి, జల్లి నరసింహులు, ఎలుగల పాపయ్య, మహేందర్, కుమారస్వామి, సోమిశెట్టి మహేందర్, పూల మహేందర్, ఎలుగల కృష్ణమూర్తి, రాపోలు మధుసూదన్, ఎలుగల సత్తయ్య, బాలయ్య, జగన్, చంద్రయ్య, పాపయ్య, భూపాల్, శివకుమార్, అమ్మవారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మిత్రులు




**క్రిష్ణగిరి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తమ సహచర మిత్రుడు అకాల మరణం చెందడంతో తోటి మిత్రులు మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి మానవత్వంతో ఆర్థిక సాయం అందించారు. మండల పరిధిలోని టి. గోకులపాడు గ్రామానికి చెందిన మునీంద్ర రాజు అని యువకుడు అనారోగ్యంతో కొన్నిరోజుల క్రితం కన్నుమూశాడు. ఆదివారం మిత్రులందరు కలిసి గ్రామానికి చేరుకుని తమ మిత్రుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో స్నేహితులంతా 2005-06 పదవ తరగతి విద్యార్థులు ఒక లక్ష రూపాయలు సేకరించి స్నేహితుని భార్య విజయలక్ష్మి కి అందజేశారు.

# ఆదివాసీల హక్కుల కోసం సమరభేరి ప్రభుత్వాన్ని నిలదీసే దిశగా దశలవారీ పోరాటం



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవిపట్నం మండలంలో ఆదివాసి హక్కులు, ఉద్యోగాల సాధన కమిటీ ఆధ్వర్యంలో దేవిపట్నం మండలం ఆర్ఆర్ కాలనీ, కొండ మొదలు గ్రామంలో ప్రజాసంఘాల ముఖ్య నాయకులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి కమిటీ డివిజన్ అధ్యక్షులు మడి మురళి దొర ముఖ్య అతిథిగా హాజరై ఆదివాసీల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మడి మురళి దొర మాట్లాడుతూ, ఏజెన్సీ పరిధిలో ఉన్న ఏడు మండలాల్లో ఆదివాసీలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని, వాటిని ఇకనైనా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఉపాధి కొరత, భూమి హక్కుల సమస్యలు, మౌలిక సదుపాయాల లేమి, విద్యా–వైద్య రంగాల్లో నిర్లక్ష్యం వంటి ఎన్నో సమస్యలు గ్రామాల్లో పేరుకుపోయాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఉద్యమాలకు దిగుతామని, శాంతియుత పోరాటాలు, నిరసన ర్యాలీలు, ధర్నాలు నిర్వహించి ఆదివాసీల హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. “ఇది ఒక్కరి పోరాటం కాదు%ౌ% ఆదివాసీ సమాజం మొత్తానికి గౌరవం, హక్కులకు సంబంధించిన పోరాటం” అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, సోడే మురళి, వెంకట రెడ్డి తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# వారాహి లాడ్జ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు గ్రామానికి చెందిన శ్రీ పొట్టి శ్రీనివాసరావు నూతన ఆధునిక వసతి గృహం “వారాహి లాడ్జ్” ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.. ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా రిబ్బన్ కట్ చేసి లాడ్జను ప్రారంభించారు... కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్తిపాడు పరిధిలో ఇలాంటి ఆధునిక వసతి సౌకర్యాలు ఏర్పాటు కావడంఅభినందనీయమనీ అన్నారు.. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నేటి నుండి రెండో దశ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభం....

**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నుండి రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకారం కార్యక్రమం ప్రారంభం అయింది. మొదటి దశలో భారీగా నామినేషన్ను దాఖలు చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు. రాష్ట్రవ్యాప్తంగా 20వేలకు పైగా సర్పంచులు, 50 వేలకు పైగా వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన ఆశావాహులు. తిరస్కరణకు గురైతే ఆపిల్ కు వెళ్లడానికి అవకాశం. నేటి నుండి రెండో దశ నామినేషన్ ప్రక్రియను ప్రారంభించిన ఎన్నికల అధికారులు. మొదటి దశ నామినేషన్ ఉపసంహరణ గడవు డిసెంబర్ 3 వరకు ఉంటుంది....

# ఆన్లైన్ పందాలకు పోయి ప్రాణం తీసుకున్న సాయి



**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** ఆన్లైన్ పందాలకు బానిసై భారీగా అప్పులు చేసి, తీవ్ర మనస్థాపానికి గురైన యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మాసాన్పల్లి గ్రామానికి చెందిన పాలడుగు సాయి (24) హైదరాబాదులోని ఉప్పల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు. ఉప్పల్లో అద్దె ఇంట్లో ఉంటూ డ్రైవర్గా వృత్తి కొనసాగిస్తున్న సాయి ఆన్లైన్ పందాలకు ఆకర్షితులై భారీగా నష్టపోయారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్ మోసాలకు బలైతున్న యువతకు సాయి మరణం గుణపాఠం కావాలని పోలీసులు చెప్పారు....

# ఘోర రోడ్డు ప్రమాదం,....



**నేరేడిగొండ నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ మండలం లోని బోదు క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని వెనుక నుండి ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు. ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు రిమ్స్ హాస్పిటల్ కు తరలింపు. ప్రైవేటు బస్సు హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్ కు వెళ్తుండగా ఘటన. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.....

# నీటి పైప్లైన్ మరమ్మత్తులు చేయించిన తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క...



**భువనగిరి నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల ఎనిమిదో వార్డు కు చెందిన రామ్ నగర్, సీతానగర్, జంకన్న గూడెం, కాజా మహల్ కాలనీలకు నీటి సరఫరా చేసే పైప్లైన్ పగిలి నీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతున్న విషయం తెలుసుకున్న తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి వెంటనే మరమ్మత్తులు చేయించి, నీటి సరఫరాను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి తాము ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే నాథుడు లేక, ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే మరమ్మత్తులు చేయించి, తమ ఇబ్బందులను తొలగించడం సంతోషకరమని అన్నారు....

అఖండ భూమి

సోమవారం 01-12-2025

## నేడు ప్రపంచ ఎయిడ్స్ దినో త్సవం ,నివారణ కాదు నిర్మూ లన ముఖ్యం...




కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సంత్సరం డిసెంబర్ 1 న ఎయిడ్స్ డే గాజరుపుకుంటరు ఎయిడ్స్ వ్యాధి పై సమాజం లో ఉన్న అపోహలను తొలిగిం చడం దీని ఉద్దేశ్యం వ్యాధి పై ఉన్నఅపోహలనుతొలిగించి,నివారణ పట్ల ప్రజల్లో అవగాహ న పెంపొందించడం బాధి తుల కు మద్దతు ఇవ్వడంఈదినోత్స వంప్రధానఉద్దేశ్యాలుహ్యూమన్ ఇమ్యునో డీపీసేన్స్ సింద్రో మ్ అనే తీవ్రమైన దశకు దారి తీస్తుంది. ఎయిడ్స్ గురించి అపోహలు ఎక్కువ ఉండ దంతో బాధితులు సామాజిక వివక్ష కు గురి అవుతున్నారు అందుకేఈదినాన్ని"జ్ఞానం-అవగాహన-కరుణ అనే సందేశాల తోప్రపంచంపాటిస్తుంది.ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు రక్త మా ర్పిడి ద్వారా,రక్షణ లేనిశారీరక సంబంధాల ద్వారా,కలిషిత సూదులు,ఇంజక్షన్ద్వారా,గర్భిణీ తల్లిలో నుంచి శిశువుకు చేరుతుంది.ఎయిడ్స్ వ్యాప్తి చెందని మార్గాలు. చేతులు కలపడం,ఆహారం పంచుకోవ డం,దగ్గర కూర్చోవడం,దోమ కాట్లు ఈ విషయాల్లో ప్రజల్లో అవగాహన పెంచడం చాలా ముఖ్యంవ్యాధి నివారణ కోసం తీడుకోవాల్సిన చర్యలురక్షణ తో శరీర క సంబంధాలు కలగ డం,రక్తాన్ని తప్పనిసరిగా పరి రక్షించినతరువాతేఉపయోగించడం,ఒకసారి వినియోగించే సూదులు మాత్రమె ఉపయోగించడం,సమాజంలో అపోహ లు తొలిగించి బాధితులను అధరించడం సామాజిక బాధ్యతఎయిడ్స్ బాధితులు మన సమాజం లో భాగం వారిని దూరం పెట్టడం కంటే వారికి ఆదరణ అవగాహన వైద్య సహాయం అందించడం మనందరి బాధ్యత.

## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీనివాస్ రెడ్డి



**ఆత్మకూర్ ఎం నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల బిఆర్ఎస్ నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూర్ ఎం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ తన పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులకు, ప్రజాసేవకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఐ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జన్నాయికోడె స్వప్న నగేష్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ అభ్యర్థి జన్నాయికోడె స్వప్న నగేష్, అశోక అధ్యక్షులు పోతగాని మల్లేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నేతలు, తదితరులు పాల్గొన్నారు....

## నేడే గీత జయంతి...

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మార్గశిర శు క్ల పక్ష ఏకాదశి 'గీతాజయంతి 'గాపాటించబడుతుంది. ఈరోజునే కురుక్షేత్ర సంగ్రామ సందర్భంగా కృష్ణ భగవానుడు అర్జునుడికి గీతో పదేశం చేశాడు. ఈ భగవద్గీత మోక్ష ప్రాప్తికి సాధనం , గీతా జయంతికెంతో పవిత్రత, శత్రువుతో పోరాడమని, తన విధ్యుక్తధర్మాన్నినిర్వర్తించమనీ భగవానుని ఆదేశం. ఈ పర్వ దినాన్ని 'మోక్షదా ఏకాదశి' అనీ అంటారు.గీతా పఠనం ద్వారా జన్మ రాహిత్యం లభిస్తుందని కూడా పెద్దలంటారు. గీతాచార్యుని బోధశిరోధార్యం. 'గీతా'ప్రకారంమానవుడుమహా భావుడు, అమరుడు, అనంత శక్తి భాండారంవంటివాడు.'భగ వద్గీత' ప్రాముఖ్యాన్నివివరిస్తూ ఒక పర్యాయంమహాత్మాగాంధి ఇలా ప్రవచించాడు"నా ఆలో చనా ద్వారా నేను ఏదయినా సమస్యను పరిష్కరించ లేక పోతే, స్ఫూర్తికోసం గీతను ఆశ్రయిస్తాను.గీతోపదేశసారం."కర్మణ్యేవాధికారస్తే,మాఫలేషుకథాచన"అంటే దానిఅర్థం-కర్మ ఆచరించు,కానీదానిఫలంగురించి ఆశించకు. పూజా విధా నంఒక పూలహారం, ఒకదీపం, మిఠాయిలతో తయారైన ప్రసాదం!-ఇవీ పూజా సామగ్రి. గీతను పూజించాక, గీతా పఠ నం, హారతి ఇవ్వడం జరు గుతాయి. అసలు ఈ పండుగ ఉద్దేశం - గీత సిద్ధాంతాలు, ఉపదేశాలు,ఆత్మానుభవంలోకి తెచ్చుకుని, జీవితాన్ని ఆ ప్రకారం తీర్చిదిద్దుకోవాలి, అదే 'భగద్గీత' కు నిజమైన ఆరాధన.

## నీలిమ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం





**భువనగిరి నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల అర్బన్ కాలనీలో అర్బన్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని నీలిమ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్లో 500 మంది ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. బిపి, షుగర్, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులందరికీ ఉచితంగా పరీక్షలు చేసి, మందులను అందించినట్లు తెలిపారు. అర్బన్ కాలనీ ప్రజలకు ఉచిత వైద్యం చేసిన నీలిమ హాస్పిటల్ యజమానియానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఆశీస్, భరత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు, రెడ్ క్రాస్ కమిటీ జిల్లా డైరెక్టర్ డాక్టర్ షేక్ హామిత్ పాషా, కాంగ్రెస్ నాయకులు గోనూరు వేణుగోపాల్, ఎండి గౌస్, ఎండి సోహెల్, కోట సందీప్, ఎండి సాజిద్, నిరంజన్ రెడ్డి, తాళ్లపల్లి హరీష్ కుమార్, కే శ్రావణ్, ఎండి సోహెల్, ఆర్ రాము, గణేష్, గోపాల్, సాయి ప్రకాష్, సాయికుమార్, షేక్ ఫయాజ్, ఎండి నేహాల్, ఎండి ఆనస్, తదితరులు పాల్గొన్నారు....

## హనుమకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని సన్మానించిన పల్లె....



**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ఇనగల వెంకట్రాంరెడ్డిని ఆదివారం నాడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్ హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చేపట్టనున్న కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, బండి నాగయ్య, అంబాల రాజయ్య, పల్లె ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

## కొండగట్టులో భారీ అగ్ని ప్రమాదం, 30 దుకాణాలు దగ్ధం



**కొండగట్టు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** అంజన్న పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 35 దుకాణాలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అగ్నిమాపక సిబ్బందికి ఇచ్చినప్పటికీ ఆలస్యంగా వచ్చిందని బాధితులు ఆరోపించారు. భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదం సిలిండర్ పేలడం లేదా విద్యుత్ ప్రమాదంతో జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు....

## ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మమ్మ వెంకటేష్...











**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** గ్రామ అభివృద్ధి కోసం తనకు గ్రామ ప్రజలు ఆశీర్వదించి, అవకాశం అందిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, అగ్ర భాగాన నిలిపేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెదరబోయిన లక్ష్మమ్మ వెంకటేష్ గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలోని సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన తనను గెలిపించడం ద్వారా గ్రామంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం, ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతానని చెప్పారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధి పనిలో అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం అందించి, గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని ఈ సందర్భంగా ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు....

## డిసెంబర్ 3న జరిగే మహా ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలి

టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకుల పిలుపు....



**భువనగిరి నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 3న హైదరాబాదులో తలపెట్టిన మహాధర్న కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు యంబ నరసింహులు, కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సన్నాహ సమావేశంలో వారు మాట్లాడుతూ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి, జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ ఐజేయు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందడి నెలకొన్నందున పలుకు మండలాల బాధ్యులు జిల్లా సమావేశానికి రాలేకపోతున్నామని చరవాణిలో సమాచారం అందించడం, మద్దతు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ప్రతి మండల కేంద్రం నుండి డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు హైదరాబాదుకు బయలుదేరి మహాధర్న వద్దకు చేరుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సమీకరణ, తరలింపు బాధ్యత మండల కమిటీలదేనని స్పష్టం చేశారు. రవాణా తదితర ఏర్పాట్లను స్థానికంగానే ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. మహా దరణ విజయవంతం కోసం మండలాల వారిగా సమావేశాలు నిర్వహించి, జర్నలిస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల అధ్యక్ష కార్యదర్శులు మడికొండ మల్లేష్, కందుల శ్రీనివాస్, పి లక్ష్మీనారాయణ చారి, చరణ్, ఎం చెన్నయ్య, జై శ్రీధర్, నల్ల వేణు, ఎండి జమాల్, ముద్ర శివ, శంకర్, దిలీప్, బుగ్గ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

## శీతాకాలంలో నీరు సేవించకుంటే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం అధికం....



**ఆలేరు నవంబర్ 30.(అఖండ భూమి న్యూస్):** శీతాకాలంలో దాహం వేయడం లేదని అనేకమంది నీరు సేవించడం తగ్గిస్తారు. ఇదే మన ఆరోగ్యానికి పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని ఆరోగ్యాన్ని పనులు హెచ్చరిస్తున్నారు. చల్లటి గాలితో రక్తనాళాలు కుచించుకు పోవడానికి నీరు తక్కువగా తాగడం వలన శరీరం డిహైడ్రేషన్ అవుతుందని అన్నారు. ఈ రెండు కలిపి రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచి, బ్రెయిన్ స్ట్రోక్ కు (పక్షవాతం) దారి తీస్తాయని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు దాహం లేకపోయినా రోజంతా తగిన నీరు తాగాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.....

## ప్రేమించిన అమ్మాయి కోసం ఆత్మహత్య చేసుకున్న యువకుడు....





**నిజామాబాద్ నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** ప్రేమించిన యువతని పెళ్లి చేసుకుందామని లండన్ నుండి వచ్చిన యువకుడు. కుటుంబ సభ్యులు యువతిని నమ్మించి వేరే వారితో పెళ్లి చేయించిన విషయం తెలుసుకున్న యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దోమ చంద గ్రామంలో చోటుచేసుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకున్న శ్రీకాంత్ రెడ్డి అఖిల అనే జంట. ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకుందామని లండన్ నుండి తిరిగి వచ్చేసరికి, అఖిల కు మరో యువకుడుతో పెళ్లి జరిగిన విషయం తెలుసుకున్న శ్రీకాంత్ రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై, పురుగుల మందు తాగి, హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. శ్రీకాంత్ మూర్తి పట్ల ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, అడ్డుకున్న పోలీసులు, మృతదేహాన్ని పోలీస్ వాహనంపై పెట్టి నిరసనకు దిగిన కుటుంబ సభ్యులు.....

## ఓటు ఎవరికైనా వేయండి, వేసేముందు గ్రామ అభివృద్ధి కోసం ఆలోచించండి....

చైతన్యంతో ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడం మన బాధ్యత....



**ఆలేరు నవంబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేసిన విషయం మనందరికీ తెలిసిందే. మూడు విడుదల లో (డిసెంబర్ 11, డిసెంబర్ 14, డిసెంబర్ 17) తేదీలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ఎన్నికల సందడి ప్రస్తుతం నెలకొంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. రెండో దశ నామినేషన్ మొదలు కానుంది. అసలు సర్పంచ్ ఎలా ఉండాలి, ప్రజలకు సేవ గుణం మీ గ్రామాల పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఉందా అనేది మనందరం ఆలోచించాలి. గ్రామ నిధులను పారదర్శకంగా వినియోగించి, వ్యక్తిగత ప్రయోజనం కన్నా ప్రజల ప్రయోజనానికి సర్పంచ్ మగ్గుచూపాలి. ఎవరైనా గ్రామస్తులు సమస్యలతో తమ వద్దకు వచ్చినప్పుడు, ఓపికగా వినే గుణం కలిగి ఉండాలి. గ్రామ ప్రజలందరికీ నిరంతరం చేరువలో, అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి. కులం, రాజకీయాలు, పార్టీ, వర్గం చూడకుండా అందర్నీ సమానంగా చూసే గుణం అభ్యర్థులలో ఉండాలి. గ్రామంలో శాంతి, ఐక్యమత్యం కాపాడేందుకు సర్పంచ్ నిరంతరం ప్రయత్నం చేసే వ్యక్తి కావాలి. విద్యుత్తు, పరిపాలన పై అవగాహన కలిగి ఉండి, ప్రభుత్వ పథకాలపై అవగాహనతో గ్రామ అభివృద్ధి, ప్రణాళికలను రూపొందించగలిగే నైపుణ్యం కలిగి ఉండాలి. ధైర్యం, నిర్ణయ సామర్థ్యం కలిగిన వ్యక్తి అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. గ్రామ సమస్యలకు త్వరగా నిర్ణయం తీసుకొని, పరిష్కారం చూపే వ్యక్తి గ్రామ సర్పంచుగా ఎన్నిక కావాలి. రోడ్లు, నీరు, విద్యుత్తు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, యువత కోసం అవకాశాలు వంటి అంశాల్లో అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థిని ఎన్నుకోవాలి. గ్రామ సభలను నిర్వహించే ఆర్థిక వివరాలను ప్రజలకు చెప్పి, ఎవరు ఏమి అడిగినా నిజాయితీగా సమాధానం చెప్పే ఓపిక ఉన్న అభ్యర్థి సర్పంచుగా అర్హులు. ప్రజలను ప్రోత్సహించి, అభివృద్ధిలో పాలుపంచుకునేలా చైతన్యవంతం చేసి, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం కలిగి ఉండాలి. కేసులు, గొడవలు, వాదోపవాదాల్లో మధ్యవర్తిగా ఉండాలి. ఒకరిపై ఒకరికి నమ్మకం పెంచేందుకు నిరంతరం కృషి చేయాలి. బాధితుడు, గ్రామస్తులు, ఏదైనా సమస్య నిమిత్తం సర్పంచి దగ్గరకు వచ్చినప్పుడు ఈ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగించేందుకు ప్రస్తుతం సర్పంచ్గా పోటీ చేస్తున్న అభ్యర్థులలో అర్హులను ఎన్నుకొని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని అఖండ భూమి న్యూస్ ప్రజలను కోరుతుంది....

## సీఎం "చంద్రబాబు నాయుడు" దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

రాజకీయాలలోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విరాజిల్లడానికి ముఖ్య పాత్ర పోషించేది జర్నలిస్టులే: నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు





**అమరావతి, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలసి వినతిపత్రాన్ని అందచేసి సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర వ్యవస్థకు ఊపిరి వంటిది. అలాంటి జర్నలిజంను ఊపిరిగా భావించి జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమాజంలో అసమానతలు తొలగించి సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా, వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కొరకు స్థాపించిన "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" జర్నలిస్టుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపటానికి జాతీయ స్థాయిలో అవిశ్రాంత పోరాటం చేస్తూ అనతికాలంలోనే భారతదేశంలో అత్యధిక సభ్యులు కలిగి జర్నలిస్టుల గుండెచప్పుడు గా అగ్రభాగంలో నిలిచింది.. ఎన్.ఎ.ఆర్.ఎ ఆవిర్భావం నుంచి జర్నలిస్టుల కి దీర్ఘకాలిక ప్రయోజనాలే ముఖ్య లక్ష్యంగా కృషి చేస్తూ వస్తుంది. జర్నలిజం మూలాలను బ్రతికించి, జర్నలిస్టుల విలువను పెంచడానికి "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. 'అభద్రత' లో ఉన్న రంగం కేవలం ఒక్క 'పాత్రికేయం' మాత్రమే. అందుకే పాత్రికేయ రంగం లో ఉన్నటువంటి ఈ అభద్రతా భావం నుండి నిజమైన పాత్రికేయ మిత్రులను సంరక్షించి వారికి ఓ సరైన మార్గాన్ని నిర్దేశించి దాని కొరకు అహర్నిశలూ నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ తన పని తాను చేసుకుంటూ పోతుంది. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) తరపున అనేక కమిటీలు ఏర్పాటు చేసి జర్నలిస్టులకు, ప్రభుత్వాలకు ఒక వారధిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తోంది. స్మాల్ న్యూస్ పేపర్స్ వింగ్, న్యూ మీడియా వింగ్ (యూ ట్యూబ్, వెబ్ సైట్స్), యూత్ వింగ్, ఉమెన్స్ వింగ్, అక్రిడిటేషన్ కమిటీ, ఆర్టీఏ వింగ్, లీగల్ వింగ్, స్టడీ టీమ్, నిజ నిర్ధారణ కమిటీ, హ్యూమన్ రైట్స్ వింగ్, సర్వే వింగ్, యాక్షన్ కమిటీ, ఫిల్మ్ %ឧ% టివి ఇండస్ట్రి వింగ్, ఆడిట్ వింగ్ లాంటి వివిధ కమిటీల రూపంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి జీవితాల్లో వెలుగులు చూడటమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఎ.ఆర్.ఎ) ముఖ్యమైన డిమాండ్లను వినతి పత్రం రూపంలో ఆయన ముందు ఉంచింది. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని, జర్నలిస్టులకు సంక్షేమ రక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ %ఉ% ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ రాజకీయాల లోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విరాజిల్లడానికి, పరుగెత్తే కాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతి దినం ఎన్నో దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలో కానీ, సమాజంలోకానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమన్నారు. జర్నలిస్టుల కు సంక్షేమం రక్షణ కల్పించడంలో పాత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను కొత్త ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కోరినట్లు తెలియజేశారు.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..











రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ**

**వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా...**

**తెలంగాణ పత్రిక, హైదారాబాద్, నవంబర్ 29 (అఖండ భూమి) :** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ అధ్యక్షులు జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామక్రిష్ణ లు హాజరయ్యారు. అనంతరం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం కలిసి నడుద్దామన్నారు. భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వడ్డెర సామాజిక వర్గం సమస్యలు, వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించారు. వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేస్తామని, స్థానికంగా ఉన్న వడ్డెర బస్తీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వడ్డెర సమాజం విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే అన్నారు. స్థానికంగా ఉన్న వడ్డెరల మౌలిక సదుపాయాల పరంగా అవసరమైన చర్యలను చేపడతామని భరోసా ఇచ్చారు. వడ్డెర్లను ఆర్థిక%-%సామాజికంగా మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదాయం, అంటరానితనం విముక్తి చేయటానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు




శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల భరత్, జాతీయ కోశాధికారి బత్తుల లక్ష్మి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు దండుగుల మైసయ్య, గ్రేటర్ అధ్యక్షుడు బోదాసు రవి, గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, జాతీయ కార్యదర్శి పల్లపు రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జెరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముధంగుల ఆంజనేయులు, జెరిపాటి మధు, గోగుల రమేష్, గుంజ ఆంజనేయులు, లక్ష్మి నారాయణ, వల్లేపు గిరీష్, దండుగుల రామకృష్ణ, కోమీరే శ్రీనివాస్, వేముల యాదయ్య, పిట్ల ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

**కావలసిన పదార్థాలు:**

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

**తయారీ విధానం:**

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

**వడియాలకు ప్రిపరేషన్:**

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

**రుచి కోసం మరికొన్ని చిట్కాలు:**

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# స్మశానంలో అభివృద్ధిపనులకు భూమిపూజ



**వెల్దుర్తి నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** బొమ్మన, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన స్మశానవాటికలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆదివారం భూమి పూజ చేపట్టారు. వర్షాకాలంలో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో ఇబ్బందులు ఏర్పడకుండా ఉండటం కోసం 20 అడుగుల ఎత్తులో స్లాబ్, రెండు ఐరన్ బీడ్ పిల్లర్స్ తోపాటు, స్మశాన వాటికలో శివాలయం, చెట్ల పెంపకం, హస్తికలను భద్రపరిచేందుకు లాకర్ వసతి ఏర్పాట్లుచేస్తున్నట్లు వారు తెలిపారు. ఇందుకోసం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో రూ.20లక్షలతో నిధుల సేకరణ చేపట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్పీపీ బొమ్మన దశరథరామిరెడ్డి, సముద్రాల శ్రీరాములు, తిరువీధి రమేష్, సాయిప్రసాద్, సముద్రాల సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**వెల్దుర్తి, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలం కలగొట్ల గ్రామంలో వ్యవసాయ నష్టం, అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక రైతు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. కలగొట్లకు చెందిన బోయ మద్దయ్య (55) స్వంతంగా ఉన్న రెండు ఎకరాల పొలంతో పాటు దేవుని మాన్యం పొలం కౌలుగా చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయ పెట్టుబడుల పేరుతో దాదాపు ఆరు లక్షల రూపాయలు అప్పు చేసిన మద్దయ్య ఈ ఏడాది మొక్కజొన్న పంట పండక తీవ్ర నష్టాన్ని చవిచూశాడు. పెరిగిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని కుటుంబసభ్యులు తెలిపారు. ఆవేదనలో ఉన్న మద్దయ్య ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో కురువరాజు పొలం దగ్గర ఉన్న వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ విషయమై మృతుడి భార్య బోయ లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పుల బాధతో మరో రైతు ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్థులు మానసిక వేదన వ్యక్తం చేశారు.

# మద్దిలేటి స్వామి దేవస్థానం భక్తులకు డిజిటల్ సేవలు




**బేతంచర్ల (రంగాపురం), నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని రంగాపురం నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలోని రంగాపురం శ్రీశ్రీశ్రీ గణ మద్దిలేటి స్వామి దేవస్థానం నందు ఆద్యంతం భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు దేవస్థానం ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కొత్త సౌకర్యాలను ప్రవేశపెట్టింది. దేవస్థానం అందించే పూజలు, సేవలు, విరాళాలు వంటి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను భక్తులు ఇప్పుడు వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా సులభంగా బుక్ చేసుకోవచ్చని ఈ ఒ తెలిపారు. దేవస్థానం విడుదల చేసిన వివరాల ప్రకారం, భక్తులు వాట్సాప్ నంబర్ 95523 00009 కు హాయ్ పంపడం ద్వారా ఆన్‌లైన్ సేవలను పొందవచ్చు అన్నారు. పూజలు, ప్రత్యేక సేవలు, విరాళాలు వంటి అన్ని సేవలను వాట్సాప్ పద్ధతిలోనే బుక్ చేసే అవకాశం కల్పించారు. అదేవిధంగా, వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవడానికి %ఖుజ్ఖ్‌వఎజూశ్రీవం.శతీస్త్ర% లో ప్రత్యేక విభాగం అందుబాటులో ఉంచారు. వెబ్‌సైట్ మరియు వాట్సాప్ రెండు మార్గాల్లోనూ భక్తులు సేవలను ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చని దేవస్థానం తెలిపింది. డిజిటల్ సేవల మార్గంలో ముందడుగు వేసిన దేవస్థానం, దీని ద్వారా దర్శనం, ప్రసాదం, గదులు, సేవలు వంటి అన్ని అంశాలను పూర్తిగా పారదర్శకంగా, వేగంగా అందించగలమని పేర్కొంది.

# పివి నాగార్జున రెడ్డి ప్రమాణస్వీకారం..




**బనగానపల్లె నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం చైర్మన్ గా పివి నాగార్జున రెడ్డి ప్రమాణస్వీకారం ప్రముఖ శక్తి క్షేత్రమైన బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ గా నందవరం కు చెందిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి కుమారుడు పీవీ నాగార్జున రెడ్డిని నియమించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి తెలిపారు పాలకవర్గ సభ్యులుగా చింత శ్రీనివాసులు, వెనకండ్ల సుదర్శన రావు, ఎర్రజోడు లోకేష్, కుమ్మరి శ్రీనివాసులు, ముక్కర హారిక, బొంతన శశికళ, ఉట్టి శారద, తప్పెట కులాయమ్మ, చెరువు పల్లె రాజేశ్వరి, డి దస్తగిరి , ఎక్స్ ఆఫీసులో సభ్యులుగా కాసుల నాటి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు చేయనున్నారు. ఇందుకు ముఖ్య అతిథులుగా రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి , గ్రామ పెద్దలు, గ్రామ టీడీపీ నాయకులు , కూటమి నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు

# డిసెంబర్ 01న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**అర్జీలు »meekosam.ap.gov.inµµ లో నమోదు చేసుకోవచ్చు**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, నవంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 01న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలు స్వీకరించబడునని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559